అప్పులబాధతో రైతు ఆత్మహత్య

ప్రజాశక్తి-పామిడి రూరల్

అప్పుల బాధతాళలేక అనంతపురం జిల్లాలో ఓ రైతు గురువారం ఆత్మహత్య చేసుకున్నాడు. కుటుంబ సభ్యుల వివరాల మేరకు... పామిడి మండలం రామరాజుపల్లి గ్రామానికి చెందిన ఎ.ఆదినారాయణరెడ్డి (56) తనకున్న మూడు ఎకరాల పొలంతో పాటు, మరో 9 ఎకరాలు కౌలుకు తీసుకుని సాగు చేసేవాడు. మొత్తం 12 ఎకరాల్లోనూ ఈ ఏడాది పత్తి పంట సాగు చేశాడు. ఇందు కోసం బ్యాంకులు, ప్రయివేటు వ్యక్తుల వద్ద రూ.10 లక్షల అప్పులు చేశాడు. వర్షాభావం, తెగుళ్లతో పంట మొత్తం చేతికందకుండా పోయింది. కనీసం కూలీల ఖర్చులు కూడా రాలేదు. పంట చేతికి రాకపోవడంతో అప్పులు తీర్చడం భారమైంది. అప్పుల వారి వేధింపులు అధికం కావడంతో తీవ్ర మనస్తాపానికి లోనైన ఆదినారాయణరెడ్డి గురువారం సాయంత్రం పొలంలో పురుగుల మందు తాగాడు. అపస్మారక స్థితిలో ఉన్న ఆయన్ను స్థానికులు చికిత్స నిమిత్తం పామిడి ఆసుపత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు. రైతు కుటుంబ సభ్యులను తహశీల్దార్ అన్వర్ హుస్సేన్ పరామర్శించారు.

ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రైతు రాము

పట్టాదారు పుస్తకాలివ్వలేదని...

పురుగు మందు తాగిన రైతు, పరిస్థితి విషమం - 2015లో సిఎం సభలోనూ....

ప్రజాశక్తి - సీతానగరం

భూమిని రెవెన్యూ అధికారులు పట్టాదారుపాస్ పుస్తకంలో నమోదు చేయకపోవడంతో మనస్థాపానికి గురై విజయనగరం జిల్లా సీతానగరం మండలం చిన భోగిలికి చెందిన రైతు గుణుపూరు రాము(47) గురువారం ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. పణుకుపేట జంక్షన్ కాశీపేట కాలనీ వద్ద వాటర్ ట్యాంక్ పైకి ఎక్కి తనతోపాటు తెచ్చుకున్న పురుగుమందు తాగి చనిపోతానని కేకలేశాడు.. అప్పటికే కుటుంబ సభ్యులకు, బంధువులకు ఫోన్‌లో తెలిపాడు. దీంతో వారు ఎస్ఐ ఎస్.కృష్ణమూర్తికి సమాచారమివ్వడంతో ఆయన వెంటనే రైతుకు ఫోన్ చేసి సమస్యను పరిష్కరిస్తానని, తహశీల్దార్‌తో మాట్లాడతానని తెలిపారు. గ్రామంలో 461 ఖాతాలో 20/15 సర్వే నెంబరులో గల మెట్ట భూమి 69సెంట్లను పట్టాదారు పాస్ పుస్తకంలో నమోదు కోసం పలుమార్లు దరఖాస్తు చేసినప్పటికీ రెవెన్యూ అధికారులు పట్టించుకోలేదని రాము ఫోన్‌లో ఎస్ఐకు తెలిపాడు. వెంటనే తహశీల్దార్ డి.బాపిరాజును తీసుకొని ఎస్ఐ, పలువురు పోలీసులు వాటర్ ట్యాంక్ వద్దకు చేరుకు న్నారు. రామును కిందకు దించేందుకు పోలీసులు ట్యాంకు పైకి ఎక్కారు. అప్పటికే రాము పురుగు మందు తాగేశాడు. అపస్మారక స్థితిలో ఉన్న రామును పార్వతీపురం ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఆయన పరిస్థితి విషమంగా ఉంది. 2015 మే16న నీరు-చెట్టు కార్యక్రమంలో భాగంగా నర్సిపురంలో నిర్వహించిన కార్యక్రమానికి సిఎం చంద్రబాబునాయుడు హాజరయ్యారు. ఆ సందర్భంగానూ రైతు రాము తన భూ సమస్య పరిష్కరించడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని, తన సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ తనతోపాటు తెచ్చుకున్న పురుగుమందు తాగి ఆత్మహత్యయత్నానికి పాల్పడ్డాడు. వెంటనే ఆసుపత్రికి తరలించడంతో ప్రాణాలతో బయటపడ్డాడు.

ఇబ్బందుల్లో సహకార చక్కెర కర్మాగారాలు

- గత ఏడాదితో పోలిస్తే ప్రస్తుతం తగ్గిన క్రషింగ్
- పంచదార, మొలాసిస్ ధర తగ్గుముఖం
- పాలకుల విధానాలతో దినదినగండం

ప్రజాశక్తి- విజయనగరం ప్రతినిధి

గతంతో పోల్చితే ఈ ఏడాది రాష్ట్రంలోని సహకార చక్కెర కర్మాగారాల్లో క్రషింగ్ నత్తనడకన సాగుతోంది. రాష్ట్రంలో పది సహకార చక్కెర కర్మాగారాలకుగానూ కొవ్వూరు, శ్రీవెంకటేశ్వర, చిత్తూరు, జంపని, అనకాపల్లి, కడప ఫ్యాక్టరీలు మూతబడ్డాయి. ఉత్తరాంధ్రలోని భీమసింగి, చోడవరం, ఏటికొప్పాక, తాండవ సహకార పరిశ్రమలు మాత్రమే ప్రస్తుతం పనిచేస్తున్నాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాల ఫలితంగా అవికూడా దినదిన గండంగా నడుస్తున్నాయి. వీటిపై సుమారు 60 వేలమందికిపైగా రైతులు, నాలుగు వేలమంది కార్మికులు ఆధారపడి బతుకుతున్నారు. పరోక్షంగా మరో ఆరు లక్షల మంది రైతు కూలీలకు జీవనాధారంగా ఈ ఫ్యాక్టరీలు ఉన్నాయి. పంచదార దిగుమతులు పెరగడం, పంచదార, మొలాసిస్ ధర తగ్గిపోవడంతో సహకార ఫ్యాక్టరీల మనుగడ ప్రశ్నార్థకంగా మారుతోంది.

విజయనగరం జిల్లాలోని భీమసింగి షుగర్ ఫ్యాక్టరీలో గత డిసెంబర్ 29న క్రషింగ్ ప్రారంభమైంది. ఇప్పటి వరకూ 19,985 మెట్రిక్ టన్నుల చెరుకు క్రషింగ్ జరిగింది. గతేడాది ఇదే తేదీకి 26 వేల మెట్రిక్ టన్నుల చెరుకును క్రషింగ్ చేసింది. విశాఖ జిల్లాలోని తాండవ షుగర్ ఫ్యాక్టరీ క్రషింగ్ గత డిసెంబర్ 15న ప్రారంభమైంది. ఇప్పటివరకూ 33,245 మెట్రిక్ టన్నుల చెరుకు క్రషింగ్ జరిగింది. గతేడాది ఇదే తేదీకి 49,400 మెట్రిక్ టన్నులను క్రషింగ్ చేసింది. ఏటికొప్పాక షుగర్ ఫ్యాక్టరీ ఈ ఏడాది ప్రస్తుతం 16,800 మెట్రిక్ టన్నుల చెరుకును గానుగాడింది. గతేడాది ఇదే సమయానికి 46,044 మెట్రిక్ టన్నులు క్రషింగ్ చేసింది. చోడవరం షుగర్ ఫ్యాక్టరీ ఈ ఏడాది గత ఏడాది కంటే ముందుగా క్రషింగ్ ప్రారంభించింది. 1,41,880 మెట్రిక్ టన్నుల చెరుకును క్రషింగ్ చేసింది. గత సీజన్‌తో పోల్చితే ఇక్కడ కూడా క్రషింగ్ తగ్గింది. అనకాపల్లి షుగర్ ఫ్యాక్టరీలో గతేడాది 7,187 మెట్రిక్ టన్నుల చెరుకును క్రషింగ్ చేసిన అనంతరం మూతబడింది. ఈ ఏడాది క్రషింగ్ ప్రారంభమైంది.

పంచదార ధర తగ్గుముఖం

కేంద్రంలో బిజెపి, రాష్ట్రంలో టిడిపి అధికారంలోకి వచ్చాక పంచదార ధరలపై ప్రభుత్వాల నియంత్రణ తగ్గిపోయింది. మరోవైపు పంచదార దిగుమతులు పెరిగాయి. దీంతో, రాష్ట్రీయ మార్కెట్లో పంచదారకు డిమాండ్ లేక ధర పడిపోయింది. గతేడాది క్వింటాలు పంచదారకు రూ.4,100 వరకూ ధర పలికింది. ప్రస్తుతం రూ.మూడు వేలకు ధర మించడం లేదు. గిట్టుబాటు ధర లేకపోవడంతో గొడౌన్లకే పంచదార పరిమితమైంది. గత ఏడాదితో పోలిస్తే ఆ ఏడాది మొలాసిస్ ధర కూడా తగ్గింది. గతేడాది టన్ను మొలాసిస్ ధర రూ.ఆరు వేలు ఉండేది. ఈ ఏడాది రూ.4,200కు మాత్రమే అమ్ముడుపోతోంది.

అమలు కాని ప్రభుత్వ హామీలు

టిడిపి అధికారం చేపట్టాక సహకార ఫ్యాక్టరీలపై అధ్యయన కమిటీతోపాటు ఉప సంఘాన్ని నియమించింది. ఆ కమిటీ రాష్ట్రంలోని చక్కెర ఫ్యాక్టరీల ఉత్పత్తులపై ఉన్న పన్నులు రద్దు చేయాలని, ఆధునికీకరణకు నిధులు ఇవ్వాలని, పంచదార ధరను స్థిరీకరించాలని, చెరుకు సాగు పెంచేందుకు చర్యలు తీసుకోవాలని, రైతులకు సకాలంలో చెల్లింపులు చేయాలని, షుగర్ ఫ్యాక్టరీల్లో అనుబంధ యూనిట్లు నెలకొల్పాలని సూచించింది. కానీ, గత నాలుగున్నరేళ్లలో ఏ ఒక్కటీ అమలు చేయలేదు. ఎన్నికలు దగ్గర పడడంతో కొనుగోలు పన్ను రద్దు చేసినట్లు ప్రకటించి చేతులు దులుపుకుంది. నష్టాల్లోని సహకార ఫ్యాక్టరీలకు జాతీయ ఆర్థిక సంస్థ (ఎన్‌సిడిసి) ద్వారా రుణాలు ఇప్పిస్తామని, దీనికి రాష్ట్ర ప్రభుత్వం గ్యారంటీ ఇస్తుందని ప్రకటించింది. ఇంతవరకూ రుణం మంజూరైన దాఖలాలు లేవు.

రాష్ట్రంలో సహకార చక్కెర కర్మాగారాల్లో 17.1.2019 నాటికి జరిగిన క్రషింగ్ వివరాలు

ఫ్యాక్టరీ పేరు	క్రషింగ్ సామర్థ్యం	ప్రారంభమైన తేదీ	క్రషింగ్ (మె.ట)	పంచదార ఉత్పత్తి (క్వింటాళ్లలో)
భీమసింగి	1,335	29.12.18	19,985	13,115
ఏటికొప్పాక	1,800	29.12.18	16,800	10,758
తాండవ	1,600	15.12.18	33,245	23,690
చోడవరం	4,000	05.12.18	1,41,880	1,22,308

ధర లేకే నష్టాలు

పంచదార ధర తగ్గడంతో ఫ్యాక్టరీకి తీవ్ర నష్టం వస్తోంది. ప్రస్తుతం క్వింటాలు పంచదార ధర రూ.మూడు వేలు లోపే ఉంది. దీనివల్ల క్వింటాలు ఒక్కంటికీ రూ.600 వరకూ నష్టం వస్తోంది. గతేడాది ఉత్పత్తి చేసిన పంచదారలో 15 వేల క్వింటాళ్లు నేటికీ గోదాములో ఉంది. ఈ ఏడాది క్రషింగ్ ఆశాజనకంగా లేదు.

- ఎవి.రమణారావు,
ఎమ్‌డి, భీమసింగి షుగర్ ఫ్యాక్టరీ

వైసిపిలోకి మేడా మల్లికార్జునరెడ్డి

- జగన్ సమక్షంలో చేరిక

ప్రజాశక్తి- కడప ప్రతినిధి

రాజంపేట టిడిపి ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి వైసిపిలో చేరారు. గురువారం సుమారు 300 వాహనాల్లో వందలాది మంది అనుచరులతో రాజంపేట నుంచి హైదరాబాద్ చేరుకున్నారు. లోటస్‌పాండ్‌లో వైఎస్ జగన్ సమక్షంలో సోదరులు రఘునాథ్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డితో కలిసి ఆ పార్టీ కండువా వేసుకున్నారు. జగన్ వారిని సాధరంగా ఆహ్వానించారు. వైసిపిలో చేరకముందు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ పదవులకు స్పీకర్ ఫార్మాట్‌లో రాజీనామా సమర్పించారు. పది రోజుల కిందట టిడిపిలో రహస్యభేటీలు నిర్వహించారనే ప్రస్తావన పేరుతో మేడా బహిష్కరణకు గురైన విషయం తెలిసిందే. అదే రోజు సాయంత్రం వైసిపి అధ్యక్షులు వైఎస్ జగన్‌ను కలిసి వైసిపిలో చేరబోతున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే. ఆ క్రమంలోనే గురువారం వైసిపిలో చేరారు. మేడా పార్టీలో చేరే కార్యక్రమానికి వైసిపి రాజంపేట పార్లమెంట్ జిల్లా అధ్యక్షులు ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి గైర్హాజరయ్యారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో మేడాకు ప్రత్యర్థిగా పోటీ చేసిన ఆకేపాటి తన అనుచరుల నిరసనలు వెల్లు వెత్తాయి. ఇటీవల ఆకేపాటి జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు, మాజీ ఎంపీలు, కడప, రాజంపేట పార్లమెంట్ ఇన్‌ఛార్జీలతో కలిసి లోటస్‌పాండ్‌కు వెళ్లి రాజంపేట టికెట్ కోసం అధినేతపై ఒత్తిడి తెచ్చిన విషయం తెలిసిందే. మేడా చేరిక విషయంలో వైఎస్ జగన్ స్పష్టమైన వైఖరి తీసుకోవడంతో చేసేదేమీ లేకపోవడంతో తమ అధ్యక్షులు చెప్పినట్లే నడుచుకుంటానని పేర్కొనడంతో వివాదం సద్దుమణిగింది.

జగన్ సమక్షంలో వైసిపిలో చేరిన మేడా

ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ | కృష్ణానగర్ బ్రాంచి విజయవాడ

బంగారు ఆభరణముల వేలం ప్రకటన

ఈ క్రింద చూపబడిన ఖాతాదారులు మా బ్రాంచి యందు తమ బంగారు ఆభరణములు హామీపై పొందిన అప్పులు తిరిగి చెల్లించమని అనేక డిమాండ్ నోటీసులు ఇచ్చినను అప్పులు తిరిగి చెల్లించని కారణంగా బ్యాంక్ నిబంధనల ప్రకారం తేది.08-02-2019న సా॥4.00 గంటల నుండి బ్యాంకు ఆవరణలో బంగారు ఆభరణములు బహిరంగ వేలం వేయబడును.

క్ర. నెం.	అకౌంట్ నెం.	ఖాతాదారుని పేరు	ప్రస్తుత బకాయి తేది.31-01-2019 నాటికి	స్థూల బరువు గ్రా.లలో
1	170303121500027	మల్లిశెట్టి నాందారయ్య, భర్త: ఎం.దానయ్య	బకాయి: రూ.2,95,014/- + వడ్డీ, ఇతర ఛార్జీలు	130.30
2	170303121200119	పలంశెట్టి ఓంప్రకాష్, తండ్రి: గోరీశ్వరరావు	బకాయి: రూ.97,638/- + వడ్డీ, ఇతర ఛార్జీలు	36.78
3	170303462000092	ఎంఎస్‌ఎస్ నారాయణ, తండ్రి: సుబ్రహ్మణ్యం	బకాయి: రూ.35,316/- + వడ్డీ, ఇతర ఛార్జీలు	17.70

షరతులు, నియమ నిబంధనలు మరియు ఇతర వివరములు కొరకు బ్రాంచి మేనేజర్‌ను సంప్రదించగలరు. ఫోన్ నెం.0866-2551744

తేది: 31-01-2019 బ్రాంచి మేనేజర్

సమాజం ఎదుగుదలలో శ్రమదే కీలక పాత్ర

- 'శ్రమ కావ్యం' పరిచయ కార్యక్రమంలో సుద్దాల అశోక్‌తేజ

ప్రజాశక్తి-గ్రేటర్ విశాఖ బ్యూరో, సీతమ్మధార

సమాజం ఎదుగుదలలో శ్రమదే కీలక పాత్రని ప్రముఖ సినీ గేయ రచయిత, కవి సుద్దాల అశోక్‌తేజ అన్నారు. రెండేళ్ల కిందట ఆయన రచించిన 'శ్రమ కావ్యం' పుస్తకాన్ని గురువారం విశాఖ పౌరగ్రంథాలయంలో సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్.నర్సింగరావుతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సుద్దాల మాట్లాడుతూ శ్రమాయనం అంటే శ్రమ ప్రయాణమన్నారు. మనిషి ఆటవికుడిగా ఉన్నప్పటి నుండి ఆధునికుడిగా మారడంలో శ్రమ ఎలా ప్రయాణం చేసిందీ ఈ కావ్యంలో వివరించానని తెలిపారు. కావ్యం మొత్తంలో శ్రముడు, శ్రమి అనే రెండు పాత్రల చుట్టూరానే నడిచిందన్నారు. తన కావ్యంలో ఎక్కడా రాముడు, శివుడు, జీసస్, మహ్మద్ లేరని రాయలేదని చెప్పారు. వారికంటే ముందే శ్రముడు, శ్రమి ఉన్నారని తన రచనలో పేర్కొన్నట్లు తెలిపారు. శంకరుడు వాడిన త్రిశూలం తయారు చేసిన కమ్మరి ముందే ఉన్నాడని, రాముడు వాడిన పీతాంబరాన్ని తయారు చేసిన పద్మశాలి శ్రముడు, రాముని భుజంపై ఉన్న కోదండం తయారు చేసిన గిరిజనుడు ముందే ఉన్నారన్నదే తన రచనలో స్పష్టం చేశానన్నారు. శ్రముడు, శ్రమి అనే ఇద్దరు పాత్రలు కీలకంగా మానవ పురోగ మనంలో స్త్రీ, పురుషులిద్దరిదీ సమాన పాత్రలుగా పేర్కొన్నారు. ఆయుదాన్ని, పరికరాన్ని తయారు చేయడంలో శ్రమదే కీలకమన్నారు. నాలుక నుండి వచ్చే అరుపులు మాటలుగా, పాటలుగా మారడానికి మనిషి బావం, బుద్ధి జీవి ముఖం ఎంత శ్రమపడితే గానీ పరిక్రమించ లేదన్నారు. కవిగా తన అధ్యాపకంతో పాటు శ్రముడు, శ్రమి ఎదుర్కొన్న కష్టాలు, అనుభూతులను వివరించినట్లు తెలిపారు. దు:ఖానికి కారణం కోరిక అని బుద్ధడు చెబితే.. దు:ఖానికి కారణం తీరిక అని శ్రముడు అన్నట్లుగా వివరించారు. తాను రాసిన కావ్యం రామాయణం, మహాభారతం కంటే తక్కువ కాదన్న కొంచెం గర్వంతోనే ఈ రచన చేశానని అన్నారు.

శ్రమ కావ్యానికి ప్రాధాన్యత
సిహెచ్.నర్సింగరావు, సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు

శ్రమ కావ్యానికి చాలా ప్రాధాన్యత ఉందని సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్.నర్సింగరావు అన్నారు. శ్రమైక సౌందర్యం గురించి పాత కాలంలో రచయితలు శ్రీశ్రీ దగ్గర నుంచి చాలా మంది 50, 60వ దశకంలో రాయడంతో ఆనాడు కొరతలేదని, నేడు శ్రమ, దాని ప్రాధాన్యతలపై వచ్చే కావ్యాలకు చాలా కొరత ఉందన్నారు. దాని కొరత తీర్చడానికి నేడు సుద్దాల రచించిన ఏకైక శ్రమ కావ్యంగా పేర్కొన్నారు. సమాజం సృష్టిలో శ్రమదే కీలక పాత్ర అన్నారు. శ్రామికులను చైతన్యం చేయడానికి ఈ కావ్యం దొహదపడుతుందని పేర్కొన్నారు. స్టీల్‌ప్లాంట్‌కు సొంత గనులు చేకూర్చడానికి చేపట్టిన 30 కిలో మీటర్ల స్టీల్ మార్చ్‌లో సుద్దాల అశోక్‌తేజ రచించిన గేయం తమను వెన్నుతట్టి నడిపించిందని, అందుకు ఈ సందర్భంగా నర్సింగరావు కృతజ్ఞత తెలిపారు. విశాఖ చరిత్రను కళ్లకు కట్టినట్లు ఆ పాటలో వివరించారన్నారు. కార్యక్రమంలో అభ్యుదయ రచయితల సంఘం విశాఖ జిల్లా కార్యదర్శి, విరియాల గౌతమ్, సాహితీ స్రవంతి విశాఖ జిల్లా కార్యదర్శి నూనెల శ్రీనివాసరావు, ఎవి రమణరావు పాల్గొన్నారు.

పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న రచయిత సుద్దాల అశోక్ తేజ, సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు నర్సింగరావు

మావోయిస్టుల బంద్ ప్రశాంతం

ప్రజాశక్తి-విశాఖపట్నం

ఆపరేషన్ సమాధాన్‌కు నిరసనగా విశాఖ ఏజెన్సీలో మావోయిస్టులు పిలుపునిచ్చిన బంద్ గురువారం పాక్షికంగా జరిగింది. ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా బంద్ ప్రశాంతంగా ముగియడంతో గిరిజనులు ఊపిరి పీల్చుకున్నారు. మన్యంలోని పలు మండలాల్లో దుకాణాలు మూతపడ్డాయి. ప్రయివేట్ వాహనాలు, ఆర్‌టిసి బస్సులు నడిచాయి. ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు యథావిధిగా తెరుచుకున్నాయి. పెదబయలు మండలం మారుమూల కుమడ, బొంగరానికి ఆర్‌టిసి సర్వీసులను నిలిపివేశారు. హుకుంపేట, జి.మాడుగుల మండలాల్లో పోలీసులు తనిఖీలు చేపట్టారు. జీపులు, ద్విచక్ర వాహనాలపై వెళ్లే ప్రయాణికుల బ్యాగులను తనిఖీ చేసి వివరాలు అడిగి తెలుసుకున్నారు. జి.కెవీధి, ముంచంగిపుట్టు సరిహద్దుల్లో గిరిజనులతో మావోయిస్టులు రెండు రోజుల క్రితం సభలు ఏర్పాటు చేసిన నేపథ్యంలో పోలీసులు తనిఖీలు చేశారు. ఈ మండలాల్లో గత పది రోజులుగా కూంబింగ్‌ను ముమ్మరం చేశారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి

ప్రజాశక్తి-ఎ.కొండూరు

రిక్షాను కారు ఢీకొన్న సంఘటనలో ఇద్దరు వ్యక్తులు మృతిచెందారు. ఈ సంఘటన కృష్ణాజిల్లా ఎ.కొండూరు మండలం కంభంపాడు గ్రామ సమీపాన బుధవారం రాత్రి జరిగింది. ఎస్ఐ జె.వెంకటరమణ తెలిపిన వివరాల ప్రకారం.. అట్లప్రగడకు చెందిన చిలకా నాగరాజు (35), జొన్నలగడ్డ ఏసు (30) బుధవారం రాత్రి కంభంపాడు నుండి ప్లాట్‌ఫారమ్ రిక్షాపై అట్లప్రగడ వస్తుండగా తిరువూరు వైపునుండి విజయవాడ వెళ్తున్న కారు కంభంపాడు సమీపాన ఉన్న వాగువంతెనపై వెనుక నుండి ఢీకొంది. ఈ ఘటనలో నాగరాజు అక్కడికక్కడే మృతిచెందగా ఏసు చికిత్సపొందుతూ ప్రభుత్వాసుపత్రిలో మృతిచెందినట్లు తెలిపారు. విఆర్వో సమక్షంలో శవపంచనామా నిర్వహించి పోస్టుమార్టమ్ కోసం తిరువూరు ప్రభుత్వాసుపత్రికి మృతదేహాలను తరలించారు.

మార్చి 31న కొండవీటి శత జయంతి

ప్రజాశక్తి - గుంటూరు

మార్చి 31న కళా ప్రపూర్ణ, త్రిపురనేని రామస్వామి చౌదరి విప్లవ కర్తవ్యాన్ని కొనసాగించిన కొండవీటి వెంకటకవి శత జయంతోత్సవాలను నిర్వహించటానికి విస్తృత ఏర్పాట్లు చేస్తున్నట్లు ఎమ్మెల్సీ డొక్కా మాణిక్య వరప్రసాద్, మాజీ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు, నిర్వహణ కమిటీ కన్వీనర్, వెంకటకవి కుమార్తె ప్రొఫెసర్ కొండవీటి విజయలక్ష్మి తెలిపారు. గుంటూరులోని ఓ హోటల్లో గురువారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో వివరాలు వెల్లడించారు. ఉత్సవాల సభకు జస్టిస్ జాస్తి చలమేశ్వర్, జస్టిస్ టి.రజని, మండలి బుద్ధప్రసాద్, కత్తి పద్మారావు, రాచపాళెం చంద్రశేఖర్‌రెడ్డి తదితరులు హాజరవుతారని చెప్పారు. కవిగా గ్రాంధిక భాషాభిమాని అయినా ఆయన భావం మాత్రం విప్లవాత్మకమన్నారు. రామస్వామి దార్శనీకతను వెంకటకవి పదింతలు ఇనుమండింపజేశారని, ఆయన మాటలు అందించిన 'దాన వీర సూర కర్ణ' చిత్రం తెలుగు సినీ పరిశ్రమలో చరిత్ర సృష్టించిందని గుర్తు చేశారు. శత జయంతి ఉత్సవాల ద్వారా ఆయన రచనలను నేటి తరానికి అందించాలని భావిస్తున్నామని పేర్కొన్నారు.

ముగిసిన రాష్ట్రస్థాయి యువజనోత్సవాలు

ప్రజాశక్తి - ఏలూరు అర్బన్

గత మూడు రోజులుగా ఏలూరులో జరుగుతున్న రాష్ట్రస్థాయి యువజనోత్సవాలు గురువారంతో ముగిసాయి. స్థానిక ఇండోర్ స్టేడియం మైదానంలో ఏర్పాటుచేసి క్యాంప్ ఫైర్‌లో 13 జిల్లాలకు చెందిన యువత ఉత్సాహంగా పాల్గొని నత్యాలు చేశారు. మూడు రోజులుగా పోటీల్లో పాల్గొని అలసిపోయిన యువత గురువారం సాయంత్రం ఉల్లాసంగా గడిపారు. ఎక్కడికక్కడ గ్రూపులుగా ఏర్పడి డప్పులు వాయిస్తూ, నత్యాలు చేస్తూ తమ ఆనందం వ్యక్తం చేశారు.

LAURUS Labs
Knowledge . Innovation . Excellence

Laurus Labs Limited

Regd.Office: Plot No.21, Jawaharlal Nehru Pharma City, Parawada, Visakhapatnam - 531 021, Andhra Pradesh, India.
Corporate Office: 2nd Floor, Serene Chambers, Road No. 7, Banjara Hills, Hyderabad - 500 034, Telangana, India.
Tel: +91 40 3980 4333 ; Fax: +91 40 3980 4320 ; E-mail: secretarial@lauruslabs.com; Website: www.lauruslabs.com

(CIN: L24239AP2005PLC047518)

Extract of Unaudited Consolidated Financial Results of Laurus Labs Limited for the quarter and nine months ended December 31, 2018 prepared in compliance with Indian Accounting Standards.

(₹ in millions)

SL. No.	Particulars	Quarter ended			Nine months ended		Year ended
		31-Dec-18	30-Sep-18	31-Dec-17	31-Dec-18	31-Dec-17	31-Mar-18
		(Unaudited)	(Unaudited)	(Unaudited)	(Unaudited)	(Unaudited)	(Audited)
1	Total revenue from operations	5,294.57	5,882.81	4,789.31	16,567.55	15,087.63	20,690.03
2	Net Profit for the period (Before tax, Exceptional and/or Extraordinary items)	227.68	217.91	485.54	671.83	1,733.28	2,374.16
3	Net Profit for the period before tax (After Exceptional and/or Extraordinary items)	227.68	217.91	485.54	671.83	1,733.28	2,374.16
4	Net Profit for the period after tax (After Exceptional and/or Extraordinary items)	178.17	162.10	348.70	505.85	1,225.30	1,676.10
5	Total Comprehensive Income for the period	202.61	105.38	347.72	459.82	1,222.26	1,676.30
6	Equity Share Capital	1,064.37	1,064.37	1,060.30	1,064.37	1,060.30	1,060.30
7	Reserves (Excluding Revaluation Reserve) as shown in the Audited Balance Sheet						13,766.09
8	Earnings Per Share (of ₹ 10/- each)						
	1. Basic : ₹ *	1.67	1.53	3.29	4.76	11.57	15.83
	2. Diluted : ₹ *	1.67	1.53	3.28	4.75	11.53	15.76

* Not annualised for quarter/nine months ended

Notes:

1. Additional information on Unaudited standalone financial results for the quarter and nine months ended December 31, 2018

(₹ in millions)

SL. No.	Particulars	Quarter ended			Nine months ended		Year ended
		31-Dec-18	30-Sep-18	31-Dec-17	31-Dec-18	31-Dec-17	31-Mar-18
		(Unaudited)	(Unaudited)	(Unaudited)	(Unaudited)	(Unaudited)	(Audited)
1	Total revenue from operations	5,127.76	5,746.34	4,737.68	16,185.11	14,927.41	20,392.88
2	Profit before tax	222.05	227.44	497.75	667.71	1,777.03	2,409.07
3	Profit after tax	174.82	176.34	358.91	510.46	1,267.87	1,731.39
4	Total Comprehensive Income for the period	196.13	124.01	356.15	470.29	1,263.90	1,731.57

2. The above is an extract of the detailed format of Quarterly/Nine months ended Financial Results filed with the Stock Exchanges under Regulation 33 of the SEBI (Listing and Other Disclosure Requirements) Regulations, 2015. The full format of the Quarterly/Nine months ended Financial Results are available on the websites of the Stock Exchanges and the Company namely www.bseindia.com, www.nseindia.com and www.lauruslabs.com
3. The Government of India introduced the Goods and Services Tax (GST) with effect from July 01, 2017. Accordingly, revenue from operations are presented net of taxes and duties, on implementation of Goods and Services Tax Act. Revenue from operations for the nine months ended December 31, 2017 included Excise duty upto June 30, 2017 which is now subsumed in GST.
4. The above unaudited financial results of the Company as reviewed by the Audit Committee has been approved by the Board of Directors at its meeting held on January 31, 2019.

By order of the Board
For **Laurus Labs Limited**

Place: Hyderabad
Date : January 31, 2019

Dr. Satyanarayana Chava
Whole Time Director & Chief Executive Officer